# Sri Lalitha Chalisa

# శ్రీ లలితా చాలీసా

లలితామాతా శంభుప్రియా జగతికి మూలం

నీవంమా

శ్రీ భువనేశ్వరి అవతారం జగమంతటికీ ఆధారం ||

1 ||

హేరంబునికి మాతవుగా హరిహరాదులు సేవింప

చండునిముండుని సంహారం చాముండేశ్వరి

అవతారం || 2 ||

పద్మరేకుల కాంతులలో బాలాత్రిపురసుందరిగా

హంసవాహనారూఢిణిగా వేదమాతవై వచ్చితివి ||

3 ||

శ్వేతవస్త్రము ధరియించి అక్షరమాలను పట్టుకొని

భక్తిమార్గము చూపితివి జ్ఞానజ్యోతిని నింపితివి ||

4 ||

నిత్య అన్నదానేశ్వరిగా కాశీపురమున కొలువుండ



TeluguRush.com

ఆదిబిక్షువై వచ్చాడు సాక్షాదాపరమేశ్వరుడు || 5
||
కదంబవన సంచారిణిగా కామేశ్వరుని కళత్రముగా
కామితార్థ ప్రదాయినిగా కంచి కామాక్షివైనావు || 6
||
శ్రీచక్రరాజ నిలయినిగా శ్రీమత్ త్రిపురసుందరిగా
సిరి సంపదలు ఇవ్వంమా శ్రీమహాలక్ష్మిగా
రావంమా || 7 ||
మణిద్వీపమున కొలువుండి మహాకాళి
అవతారములో
మహిషాసురుని చంపితివి ముల్లోకాలను ఏలితివి
|| 8 ||
పసిడి వెన్నెల కాంతులలో పట్టువస్త్రపుధారణలో
పారిజాతపు మాలలలో పార్వతి దేవిగా వచ్చితివి
|| 9 ||
రక్తవస్త్రము ధరియించి రణరంగమున ప్రవేశించి
రక్తబీజుని హతమార్చి రంయకపర్దినివైనావు || 10
||


TeluguRush.com

కార్తికేయునికి మాతవుగా కాత్యాయినిగా కరుణించి

కలియుగమంతా కాపాడ కనకదుర్గపై వెలిసితివి || 11 ||

రామలింగేశ్వరు రాణివిగా రవికుల సోముని రమణివిగా

రమా వాణి సేవితగా రాజరాజేశ్వరివైనావు || 12 ||

ఖడ్గం శూలం ధరియించి పాశుపతాస్త్రము చేబూని

శుంభ నిశుంభుల దునుమాడి వచ్చింది శ్రీశ్యామలగా || 13 ||

మహామంత్రాధిదేవతగా లలితాత్రిపురసుందరిగా

దరిద్ర బాధలు తొలిగించి మహదానందము కలిగించే || 14 ||

అర్తత్రాణ పరాయణివే అద్వైతామృత వర్షిణివే

ఆదిశంకర పూజితవే అపర్ణాదేవి రావంమా || 15 ||

విష్ణు పాదమున జనియించి గంగావతారము

ఎత్తితివి

భాగీరథుడు నిను కొలువ భూలోకానికి వచ్చితివి

|| 16 ||

ఆశుతోషుని మెప్పించి అర్ధశరీరం దాల్చితివి

ఆదిప్రకృతి రూపిణిగా దర్శనమిచ్చెను జగదంబా

|| 17 ||

దక్షుని ఇంట జనియించి సతీదేవిగా చాలించి

అష్టాదశ పీఠేశ్వరిగా దర్శనమిచ్చెను జగదంబా ||

18 ||

శంఖు చక్రము ధరియించి రాక్షస సంహారమును

చేసి

లోకరక్షణ చేసావు భక్తుల మదిలో నిలిచావు || 19

||

పరాభట్టారిక దేవతగా పరమశాంత స్వరూపిణిగా

చిరునవ్వులను చిందిస్తూ చెఱుకు గడను

ధరయించితివి || 20 ||



TeluguRush.com

పంచదశాక్షరి మంత్రాధితగా పరమేశ్వర

పరమేశ్వరితో

ప్రమథగణములు కొలువుండ కైలాసంటే పులకించే

|| 21 ||

సురులు అసురులు అందరును శిరసును వంచి

ంరొక్కంగా

మాణిక్యాల కాంతులతో నీ పాదములు మెరిసినవి

|| 22 ||

మూలాధార చక్రములో యోగినులకు ఆదీశ్వరియై

అంకుశాయుధ ధారిణిగా భాసిల్లెను శ్రీ జగదంబా

|| 23 ||

సర్వదేవతల శక్తులచే సత్య స్వరూపిణి రూపొంది

శంఖనాదము చేసితివి సింహవాహినిగా వచ్చితివి

|| 24 ||

మహామేరువు నిలయునివి మందార కుసుమ

మాలలతో



TeluguRush.com

మునులందరు నిను కొలవంగ మోక్షమార్గము

చూపితివి || 25 ||

చిదంబరేశ్వరి నీ లీల చిద్విలాసమే నీ సృష్టి

చిద్రూపీ పరదేవతగా చిరునవ్వులను చిందించే ||
26 ||

అంబా శాంభవి అవతారం అమృతపానం నీ నామం

అద్భుతమైనది నీ మహిమ అతిసుందరము నీ

రూపం || 27 ||

అంమలగన్న అంమవుగా ముగ్గురంమలకు

మూలముగా

జ్ఞానప్రసూనా రావంమా జ్ఞానమునందరికివ్వంమా
|| 28 ||

నిష్ఠతో నిన్న కొలిచెదము నీ పూజలనే చేసెదము

కష్టములన్నీ కడతేర్చి కనికరముతో మము

కాపాడు || 29 ||

రాక్షస బాధలు పడలేక దేవతలంతా ప్రార్థింప



TeluguRush.com

అభయహస్తము చూపితివి అవతారములు

దాల్చితివి || 30 ||

అరుణారుణపు కాంతులలో అగ్ని వర్ణపు

జ్వాలలలో

అసురులనందరి దునుమాడి అపరాజితపై

వచ్చితివి || 31 ||

గిరిరాజునికి పుత్రికగా నందనందుని సోదరిగా

భూలోకానికి వచ్చితివి భక్తుల కోర్కెలు తీర్చితివి

|| 32 ||

పరమేశ్వరునికి ప్రియసతిగా జగమంతటికీ

మాతవుగా

అందరి సేవలు అందుకొని అంతట నీవే నిండితివి

|| 33 ||

కరుణించంమా లలితంమా కాపాడంమా దుర్గంమా

దర్శనమియ్యగ రావంమా భక్తుల కష్టం తీర్చంమా

|| 34 ||



TeluguRush.com

ఏ విధముగా నిను కొలిచినను ఏ పేరున నిను

పిలిచినను

మాతృహృదయపై దయచూపు కరుణామూర్తిగా

కాపాడు || 35 ||

మల్లెలు మొల్లలు తెచ్చితిమి మనసును నీకే

ఇచ్చితిమి

మగువలమంతా చేరితిమి నీ పారాయణ చేసితిమి

|| 36 ||

త్రిమాతృరూపా లలితంమా సృష్టి స్థితి లయకారిణివి

నీ నామములు ఎన్నెన్నో లెక్కించుట మా

తరమవునా || 37 ||

ఆశ్రితులందరు రారండి అంమరూపము చూడండి

అంమకు నీరాజనమిచ్చి అంమ దీవెన

పొందుదము || 38 ||

సదాచార సంపన్నవుగా సామగాన ప్రియలోలినివి

సదాశివ కుటుంబినివి సౌభాగ్యమిచ్చే దేవతవు ||

39 ||



TeluguRush.com

మంగళగౌరీ రూపమును మనసుల నిండా

నింపండి

మహాదేవికి మనమంతా మంగళ హారతులిద్దాము

|| 40 ||



TeluguRush.com